ప్రజాశక్తి

శనివారం 18 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నిర్లక్ష్యాన్ని సహించను..

- మొక్కుబడిగా విధులు నిర్వహిస్తే కుదరదు
- బాధ్యతలను విస్మరిస్తే ఎంతటి వారినైనా సహించబోను
- ఎంపిడిఓలను హెచ్చరించిన కలెక్టర్ రాజాబాబు

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'గ్రామాలు అభివద్ధి చెందడమంటే జిల్లా అభివద్ధి చెందటమే.. మండల స్థాయిలో అభివద్ధి అధికారులుగా ఉన్న మీరు ఈ ప్రధాన కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎంత మాత్రం సహించను' అని కలెక్టర్ పి.రాజాబాబు హెచ్చరించారు. ఎస్‌సి ప్రజలు మెజార్టీగా ఉండే గ్రామాలలో ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన (పిఎం-ఏజెఎవై) పథకం అమలుపై శుక్రవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జేన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా ప్రధానంగా గ్రామ స్థాయిలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, సామాజిక భద్రత, గ్రామీణ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, విద్యుత్, మెరుగైన వ్యవసాయ విధానాలు, ఆర్థిక సమ్మిళితం, డిజిటైజేషన్, నైపుణ్య అభివద్ధి పెంపు, జీవనోపాధి కల్పన వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం సర్పంచ్ అధ్యక్షతన ఏర్పడే కమిటీలో సంబంధిత గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికను రూపొందిస్తారని స్తారు. ఈ విధంగా గుర్తించిన పనులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో చేపడతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ▶ 2లో

మృత్యు తీరాలు..!

- ప్రాణాంతకంగా మారిన సముద్రస్నానాలు
- సముద్రతీరంలో పర్యాటకుల కోసం రక్షణ చర్యలు అవసరం
- పోలీసు శాఖ సూచించిన చోటే యాత్రికుల స్నానాలు: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గత ఆదివారం చీరాల వాడరేవు సముద్ర స్నానాలకు వచ్చిన యువకులు ఐదుగురు అలల తాకిడికి కొట్టుకుపోయి మరణించారు. ఈ ఘటన అనంతరం జిల్లా అధికారులు తీరం వెంట గజ ఈతగాళ్ళను ఏర్పాటుచేశారు. గత సంవత్సరం అయితే జిల్లా సముద్రతీరంలో వరుసగా మరణాలు సంభవించాయి. ఈ కారణంగా రెండు నెలల పాటు బీచ్‌లను మూసివేసిన విషయం తెలిసిందే.. ఇలాంటి ఘటనలు సంభవించిన సందర్భాల్లో అధికార యంత్రాంగం రక్షణ చర్యలు చేపట్టడం.. ఆ తరువాత పర్యాటకుల భద్రత గురించి విస్మరించడం పరిపాటిగా జరుగుతోంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం పర్యాటకుల భద్రత కోసం దీర్ఘకాల రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్ శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో తీరంలో ప్రమాదాల నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్రతీరం వెంబడి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు.

సెలవుల్లో సరదాగా గడుపుదామని సముద్ర స్నానాల కోసం వస్తున్నవారు సముద్రపు అలల గురించి తెలియక.. లోపలికి కొట్టుకుపోయి మృత్యువాత పడుతున్నారు. వరుసగా మరణాలు సంభవించిన సందర్భాల్లో అధికార యంత్రాంగం హడావుడి చర్యలు తప్ప పర్యాటకుల రక్షణ కోసం శాశ్వత చర్యలు చేపడుతున్న పరిస్థితి జిల్లాలో లేదు. బాపట్ల జిల్లాలో 103 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. బాపట్ల సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్య పాలెం, మోటుపల్లి తదితర బీచ్‌లు ముఖ్యమైనవిగా ఉన్నాయి. కోస్తా ▶ 3లో

యువజనోత్సవాలలో విద్యార్థుల నృత్యం

యువతే దేశాభివృద్ధికి వెన్నెముక

కలెక్టర్ రాజాబాబు

▶ 8లో

చిట్టీల పేరుతో రూ.2 కోట్ల మోసం

▶ మెయిన్ 5లో

ఇసుక కొరత రానీయొద్దు..

కలెక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల అవసరాలకు ఇసుక కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో అందుబాటులో గల ఇసుక రీచ్ వివరాలపై జిల్లా కలెక్టర్ మైనింగ్ శాఖ అధికారిని ఆరా తీశారు. జిల్లాలో గాజుర్లంక-1, గాజుర్లంక -2, ఓలేరు ఇసుక రీచ్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఓలేరు ఇసుక రీచ్‌పై కోర్టు కేసు పెండింగ్ ఉన్నందున ఆ రీచ్ నుండి ఇసుక సరఫరా నిలిచిపోయిందని మైనింగ్ శాఖ అధికారి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ప్రజల అవసరాలకు గాజుర్లంక ఇసుక రీచ్ నుంచి మాత్రమే ఇసుక సరఫరా చేయబడుతుందని తెలిపారు. వర్షాకాలం దష్ట్యా భట్టిప్రోలు, గాజుర్లంక స్టాక్ పాయింట్లలో 61,720 మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని, ఇప్పటివరకు 46,564 మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలకు సరఫరా చేయడమైందని, 15,156 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉన్నదని, సుమారు రోజుకు 200 మెట్రిక్ టన్నుల ఇసుక గాజుర్లంక స్టాక్ పాయింట్ నుండి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక సుమారు రెండు నెలల వరకు సరిపోతుందని మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వర్షాకాలం పూర్తవుతున్నందున జిల్లాలో కొత్త రీచ్‌ల కోసం అన్వేషించాలని, ఓలేరు రీచ్‌పై ఉన్న కోర్టు కేసును త్వరగా పూర్తిచేసుకుని అందుబాటులోనికి తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో కష్ణా నది తీర ప్రాంతం కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 507లో ▶ 2లో

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- యాజమాన్యం తీరుపై స్ట్రగుల్ కమిటీ ఆగ్రహం

ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విద్యుత్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం డొంక తిరుగుడుగా వ్యవహరిస్తుందని స్ట్రగుల్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు జిల్లా ప్రధాన కేంద్రం ఒంగోలులోని డిస్కమ్ ఎస్ఈ కార్యాలయం, ట్రాన్స్కో ఎస్ఈ కార్యాలయం వద్ద ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు వేర్వేరుగా ఆందోళన నిర్వహించారు. ట్రాన్స్కో ఎస్ఈ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ అడ్వైసర్ జి.వి. రాగయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జెఎసి స్టీరింగ్ కమిటీతో విద్యుత్ యాజమాన్యం డొంక తిరుగుడుగా వ్యవహరిస్తోందని దుమమాడారు. నాటకీయ పద్ధతులు విరమించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2022 పేరివిజన్ సమయంలో తీరని అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. అప్పట్లో కొందరు నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరించి కార్మికుల హక్కులను తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే స్ట్రగుల్ కమిటీ ఆవిర్భవించినట్లు స్పష్టం చేశారు. స్ట్రగుల్ కమిటీ కార్మికుల నిజమైన స్వరంగా వారి సమస్యలపై న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు. యాజమాన్యపు కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని కార్మికులకు సూచించారు. కాంట్రాక్టు కార్మికులు, జెఎల్ఎం గ్రేడ్-2 పేరుతో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ▶ 2లో

వివాహ వేడుకల్లో జంకె

ప్రజాశక్తి-పొదిలి

వైసిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి శుక్రవారం స్థానిక ముల్లా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ముల్లా ఖాదర్ బాషా, ఉద్యోగ సంఘం నాయకులు ముల్లా జిందా బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కొరత రానీయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

24,900 హెక్టార్లలో 3,73,500 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ కొరకు ఎస్ఇఎసికి నివేదికలు పంపినట్లు వారి నుండి అనుమతులు వచ్చిన వెంటనే జువ్వలపాలెం ఇసుకరీచ్ అందుబాటులోకి వస్తుందని మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. ప్రతి ఇసుక రీచ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ఆయన అధికారులను ఆరా తీశారు. సీసీ కెమెరాలు లేకపోతే వారం రోజుల్లో అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. ఆ సీసీ కెమెరాలు వివరాలను పోలీస్ శాఖ అందజేయాలని తెలిపారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ఇసుక సరఫరా చేసే వాహనాల రిజిస్ట్రేషన్, జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్టీవోలకు తెలిపారు. ఇసుక సరఫరాకు సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఇసుక రీచ్‌లను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరాలో ప్రజల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచారం సంతృప్తికరంగా లేదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ మైనింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, గనుల శాఖ సహాయ సంచాలకులు రామచంద్ర, జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యాన్ని సహించను..

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే నిధులను మంజూరు చేసిందని, పనులను గుర్తించినప్పటికీ వాటిని చేపట్టకపోవడం, పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ఎంపిడిఒలు మండల స్థాయిలో అభివద్ధి పనుల పర్యవేక్షణ అధికారులని, ప్రధాన విధిపై దష్టి సారించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేస్తూ అభివద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. అలాకాకుండా మొక్కుబడిగా చూస్తామంటే కుదరదని ఆయన హెచ్చరించారు. ప్రతివారం అభివద్ధి కార్యక్రమాల పైన నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ పథకాన్ని సమీక్షిస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ ప్రజలు మెజారిటీ ఉన్న గ్రామాల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఉపయోగించకుండా నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫేజ్ – 1లో మంజూరైన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరును కూడా నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని ఎంపిడిఒలకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యంతో పాటు గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రధాన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే తెలిపారు. బాధ్యతలను విస్మరిస్తే ఎంతటి వారినైనా సహించబోనని కలెక్టర్ పునరుద్ఘాటించారు. సమావేశంలో జడ్పీ సిఈఒ బి.చిరంజీవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాలశంకరరావు, డిఆర్‌డిఎ పిడి నారాయణ, డిఈఒ ఎ.కిరణ్ కుమార్, డిఎంహెచ్ఒ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, ఎపి సిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఎస్ఈ. అశోక్, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

2018 మాదిరిగానే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ట్రాన్స్ కో, డిస్కమ్ ఎస్ఈ కార్యాలయాల వద్ద జరిగిన ఆందోళనలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం కార్మికుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పవర్ జేఏసీ నాయకులు పట్టుదలతో ఉద్యమించాలని సూచించారు. విద్యుత్ కార్మికులపై అన్యాయం జరిగితే తాము సహించేది లేదని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి సిఐటియు అండగా నిలుస్తుందని విద్యుత్ కార్మికుల ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. యాజమాన్య ఒత్తిడులకు లొంగకుండా కార్మికవర్గ ఐక్యతతో పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దండే రవికుమార్, వీరాంజనేయులు, సుధాకర్, కాంట్రాక్టు కార్మిక నాయకులు శీలం ఆదినారాయణ, సీఐటీయూ ఒంగోలు నగర నాయకులు బి.వి. రావు, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

SURNAME AND NAME CHANGE

I,KATTHULAPALLY SRINIVAS REDDY (Old Name), S/o.THIRUPATHI REDDY Residing at D.No:26-042-251,Flat No:203,IInd Floor, Dheeraj Bhagyanagar Residency,Bhagya Nagar 3rd Line, Ongole, Prakasam District, Andhra pradesh. I have changed my surname and name KATTHULAPALLI SRINIVASA REDDY (New Name), S/o.THIRUPATHI REDDY Hence after my surname and name is knoe as KATTHULAPALLI SRINIVASA REDDY will be applicable for all purpose

ఈ – ప్రొక్యూర్ మెంట్ స్వల్ప కాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యూ. ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు ఈ– ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్. నెం. 63/2025–26 నుండి 68/2025–26 తేది :17–10–2025 ద్వారా అంచనా విలువ రూ.40–00 లక్షల లోపు గల 1 పనికి మొదటి పిలుపు మరియు 5 పనులకు 2వ పిలుపునకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఈ–ప్రొక్యూర్ మెంట్ ద్వారాఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళను తేది : 18–10–2025 రా. గం. 11.30 నుండి 25–10–2025 మ. గం. 2.30 వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది : 25–10–2025 సా.గం.04–00 వరకు, మరియు బిడ్లు తేది : 25–10–2025 సా. గం. 04–30 నుండి తెరవబడును. ఇతర వివరములకు సెల్ 9908661999కు ఫోన్ చేసి తెలుసుకొనవచ్చును.

సం /- పి.భాస్కరబాబు
కార్యనిర్వాహక ఇంజనీరు
ఏ.పి.ఇ.డబ్ల్యూ. ఐ.డి.సి, ఒంగోలు

Dr. Samuel George Institute of Engineering & Technology
(An Autonomous Institute with NAAC 'A' Grade)
(Approved by AICTE, New Delhi, Permanently Affiated to JNTUK Kakinada.)
(Recognized under Section 2(f) of UGC, An ISO 9001:2015 Certified Institution.)
SGIT B.O - 523320, George Town, Darimadugu (V), MARKAPUR (M), Prakasam Dist, A.P., India.
e-mail: sgit.principal@gmail.com Website: www.drsgiet.ac.in University College Code: 35
Mobile: 9618257287, 9849332122

Admission Notification - 2025-26
APEAPCET- 2025 CAT-B, NRI ADMISSIONS
B.Tech- B-Category 15% (NRI) Seats (Management quota)
(A Non Minority Institution)

Applications are invited from eligible candidates for admissions in to 1st year B-Tech programme for the academic year 2025-26.

UG	B.Tech							
Course	CIVIL	EEE	ME	ECE	CSE	CSE AI	CSE DS	AI&ML
Intake	30	30	30	90	180	60	60	60
B-Category NRI (15 %)	05	04	04	14	27	09	09	09

Applications can be downloaded from the college website www.drsgiet.ap.in orcan be obtained from the college office on all working days. The closing date for submission of filled in application along with copies of relevant certificates in the college office is on or before 15-10-2025 the eligibility and admissions will be as per APSCHE guidelines. For further details cont no. 9441088184, 9440242501.

Sd-
Secretary

Dr. Samuel George Institute of Engineering & Technology
(An Autonomous Institute with NAAC 'A' Grade)
(Approved by AICTE, New Delhi, Permanently Affiated to JNTUK Kakinada.)
(Recognized under Section 2(f) of UGC, An ISO 9001:2015 Certified Institution.)
SGIT B.O - 523320, George Town, Darimadugu (V), MARKAPUR (M), Prakasam Dist, A.P., India.
e-mail: sgit.principal@gmail.com Website: www.drsgiet.ac.in University College Code: 35
Mobile: 9618257287, 9849332122

Admission Notification
AP EAPCET- 2025-26 ADMISSIONS
B.Tech- B-Category (NON NRI) and unfilled quota seats
(Converted to Non-NRI) (Management Quota)
(A Non Minority Institution)

ApApplications are invited from eligible candidates for admissions in to 1st year B-Tech course for the academic year 2025-26.

UG	B.Tech							
Course	CIVIL	EEE	ME	ECE	CSE	CSE AI	CSE DS	AI&ML
Intake	30	30	30	90	180	60	60	60
B-Category Non NRI (15 %)	09	09	09	27	54	18	18	18

Applications can be downloaded from the college website www.drsgiet.ap.in or can be obtained from the college office on all working days. The closing date for submission of filled in application along with copies of relevant certificates in the college office is on or before 23-10-2025 the eligibility and admissions will be as per APSCHE guidelines. For further details cont no. 9440242501, 9441088184.

Sd-
Secretary

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో.
O.S.No:162/2013, I.A.No:270/2021,271/2021 and 272/2021.

Between:
ఇబ్రహీం బేగ్ .... పిటీషనర్/వాది.
And
సయ్యద్ ఫాతి మున్నిసా (Diad) వగైరాలు
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు.

To,
R3) షేక్ మదార్ బి,W/o కుర్షీద్ అహ్మద్, వయస్సు 55, కూలి పని, ఇంకొల్లు గ్రామం , పర్చూరు. JCJC.
R4), షేక్ బాషా వయస్సు 40, S/o కుర్షీద్ అహ్మద్, వయస్సు 55, కూలి పని, ఇంకొల్లు గ్రామం, పర్చూరు JCJC.

పై దావాలో 1వ ప్రతివాది చనిపోయినందున ఆమె వారసులుగా రెస్పాండెంట్లు 5,6 మరియు 7వవార్లను దావాలో ప్రతివాదులుగా చేర్చుటకు L R పిటీషన్లు దాఖలుచేయగా దావాలోని 3వ మరియు4వ ప్రతివాదులు మరియు రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినా మీరు తీసుకొన నందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసి ఉన్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా తేది:29–10–2025 నకు అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా కాని పైకోర్టులో ఉదయం 10:30 గంటలకు హాజరు అయి మీకు ఏమైనా అభ్యంతరం ఉన్న తెలియజేసుకోనవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ : 29–10–2025.

డి.చంద్రయ్యశర్మ ,
వాది తరపు అడ్వకేట్, బాపట్ల.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA No : 429/2025
IN
OS No : 39/2025

సిరిపురపు వెంకటసుబ్బయ్య ...వాది/పిటిషనర్
వర్సెస్
సి.హెచ్. అశోక్ రెడ్డి మరియు ఇతరులు
.... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R2) అప్పిశెట్టి వెంకట బ్రహ్మయ్య
తండ్రి రామమూర్తి,
నివాసం:కందులూరు గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో వాది / పిటీషనర్ ఎన్నిసార్లు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఆదేశించివున్నారు. కావున మీరు తేది:07–11–2025న ఉదయం 10:30 కి శ్రీ కోర్టు వారిఎదుట స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 07–11–2025

ఇట్లు
కోలా శివప్రసాద్
సిరిపురపు శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్స్
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
OS No : 39/2025

సిరిపురపు వెంకటసుబ్బయ్య ...వాది
వర్సెస్
సి.హెచ్. అశోక్ రెడ్డి మరియు ఇతరులు
.... ప్రతివాదులు

To
D2) అప్పిశెట్టి వెంకట బ్రహ్మయ్య
తండ్రి రామమూర్తి,
నివాసం:కందులూరు గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల దావాలో వాది ఎన్నిసార్లు మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఆదేశించివున్నారు. కావున మీరు తేది:07–11–2025న ఉదయం 10:30 కి శ్రీ కోర్టు వారిఎదుట స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 07–11–2025

ఇట్లు
కోలా శివప్రసాద్
సిరిపురపు శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్స్
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA No : 427/2025
IN
OS No : 39/2025

సిరిపురపు వెంకటసుబ్బయ్య ...వాది/పిటిషనర్
వర్సెస్
సి.హెచ్. అశోక్ రెడ్డి మరియు ఇతరులు
.... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R2) అప్పిశెట్టి వెంకట బ్రహ్మయ్య
తండ్రి రామమూర్తి,
నివాసం:కందులూరు గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో వాది / పిటీషనర్ ఎన్నిసార్లు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఆదేశించివున్నారు. కావున మీరు తేది:07–11–2025న ఉదయం 10:30 కి శ్రీ కోర్టు వారిఎదుట స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 07–11–2025

ఇట్లు
కోలా శివప్రసాద్
సిరిపురపు శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్స్
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA No : 428/2025
IN
OS No : 39/2025

సిరిపురపు వెంకటసుబ్బయ్య ...వాది/పిటిషనర్
వర్సెస్
సి.హెచ్. అశోక్ రెడ్డి మరియు ఇతరులు
.... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R2) అప్పిశెట్టి వెంకట బ్రహ్మయ్య
తండ్రి రామమూర్తి,
నివాసం:కందులూరు గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో వాది / పిటీషనర్ ఎన్నిసార్లు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఆదేశించివున్నారు. కావున మీరు తేది:07–11–2025న ఉదయం 10:30 కి శ్రీ కోర్టు వారిఎదుట స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 07–11–2025

ఇట్లు
కోలా శివప్రసాద్
సిరిపురపు శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్స్
ఒంగోలు, ప్రకాశం జిల్లా

'కూటమి' కుతంత్రాలను అడ్డుకోవాలి

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ నారాయణ యాదవ్

ప్రజాశక్తి-వెలిగండ్ల

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు వైద్యం,విద్య అందకుండా చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కుతంత్రాలను అడ్డుకోవాలని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల పరిధిలోని వెలిగండ్ల, మోటుపల్లి గ్రామంలో జడ్‌పిటిసిల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల స్థాపనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలకు విద్య, వైద్యం

ర్యాలీలో పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్

అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు.సంపద సృష్టిస్తానంటూ అన్ని ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ.25 లక్షల విలువైన చికిత్సను కార్పొరేట్ ఆస్పత్రుల ద్వారా అందేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అటకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇసుక, మద్యం ఇలా అన్ని మార్గాల ద్వారా దోపిడీయే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ద్వారా చంద్రబాబు చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు, వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, పల్నాటి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూడూరి అనిల్ బాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సయ్యద్ హమీద్, గాలి తిరుపతిరెడ్డి, సర్పంచి తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, అయినకోట రంగయ్య, గోన జేమ్స్, తమ్మనేని శివరామిరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృత్యు తీరాలు.!

(మొదటిపేజీ తరువాయి)

తీర ప్రాంతంలో అత్యధికంగా బాపట్ల జిల్లా పరిధిలోనే బీచ్ వెంట రిసార్టులు అత్యధికంగా వచ్చాయి. శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజులు, వినాయక నిమజ్జనాలు, కార్తీక మాసం, వేసవికాలంలో హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు జిల్లాలోని బీచ్‌లకు వస్తున్నారు. చీరాల వాడరేవుకు జాతీయ రహదారులు అనుసంధానమై ఉండడం, వాడరేవు నుంచి రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం వరకు సముద్రానికి సమాంతరంగా రహదారి నిర్మాణం జరగడంతో ఇతర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో పర్యాటకులు సముద్రస్నానాలకు వస్తున్నారు. ఇలా జిల్లాలోని బీచ్‌లకు వస్తున్న వారు అలల తాకిడికి లోపలకు కొట్టుకుపోయి మరణిస్తున్న పరిస్థితి ఏటా ఉంది. గత ఏడాది జిల్లా సముద్రతీరంలో వరుసగా మరణాలు సంభవించిన నేపథ్యంలో రెండు నెలల పాటు బీచ్‌లను మూసివేశారు. స్థానికంగా ఉన్న రీసార్టుల వారు పర్యాటకుల రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకున్న అనంతరం బీచ్‌లను తెరవడం జరిగింది.

అలల తాకిడి గురించి తెలియక..

సముద్రపు అలల తాకిడికి కొట్టుకుపోయి మరణిస్తున్న వారు అత్యధికులు యువకులే.. ఎగిసి పడుతున్న సముద్రపు అలలను చూస్తూ లోపలికి వెళుతున్న యువకులు, పిల్లలు అలలు ముందుకు వచ్చి వెనక్కు వెళ్ళే సమయంలో కిందపడి అలానే లోపలికి వెళ్లి మరణిస్తున్నారు. సముద్రస్నానానికి వెళ్ళిన యువకులు అలలతో ఆడుతూ లోపలికి వెళ్ళి అలానే కొట్టుకు పోతున్నారు. గుంపులుగా సముద్రంలో పర్యాటకులు ఉంటున్న సమయంలోనే సదరు యువకులు కొట్టుకుపోయిన విషయం ఆలస్యంగా గుర్తిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లి అలలకు కొట్టుకుపోయి మరణిస్తున్న సందర్భాలు ఉన్నాయి.

బీచ్‌లలో గజ ఈతగాళ్ళను నియమించాలి..

రానున్న కార్తీక మాసం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో భక్తులు, సాధారణ పర్యాటకులు జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలకు తరలివస్తారు. సముద్ర స్నానాలకు వస్తున్న వారికి, పర్యాటకులకు సముద్రపు అలల గురించి తగిన అవగాహన కల్పించాలి. ఒడ్డున హెచ్చరిక బోర్డులు పెట్టాలి. సముద్రం తీరం వెంట పోలీసు గస్తీ కోసం మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేయాలి. గజ ఈతగాళ్లను నియమించాలి. సముద్ర తీరంలో నిఘా కోసం, యాత్రికుల భద్రత కోసం పోలీసు శాఖ వినియోగిస్తున్నట్లు చెబుతున్న డ్రోన్‌ల ద్వారా సెలవు రోజుల్లో, రద్దీ వేళల్లో నిఘా పెట్టాలి. సముద్రంలో నిర్దిష్ట లోతు దాటి లోపలికి వెళ్లకుండా యాత్రికులను అప్రమత్తం చేస్తూ జెండాలు పెట్టాలి. పర్యాటకులు బీచ్ పరిసరాల్లో వ్యవహరించవలసిన తీరును గురించి వివరిస్తూ హెచ్చరిక బోర్డులు పెట్టాలి. బాపట్ల, సూర్యలంక వద్ద వాచ్‌టవర్లు ఏర్పాటు చేశారు చీరాల వాడరేవులో, రామాపురం బీచ్‌ల్లో టవర్లు లేవు. పోలీసు అవుట్ పోస్టులు కూడా నామమాత్రంగా ఉన్నాయి. అన్ని బీచ్‌లలో సముద్రంలో లోతుకు వెళ్తున్న యాత్రికులను అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరించే చర్యలు ఉండాలి. పర్యాటకుల ద్వారా ఆదాయం పొందుతున్న రీసార్టుల యాజమాన్యాలు కూడా పర్యాటకుల రక్షణ గురించి బాధ్యత తీసుకోవాలి. సూర్యలంక, వాడరేవుల వద్ద చెక్‌పోస్టులు పెట్టి పర్యాటకుల వాహనాల నుంచి పంచాయితీల వారు టోల్ వసూలు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని పర్యాటకుల రక్షణ కోసం వెచ్చించాలి. మత్స్యకారులకు గౌరవ వేతనం ఇచ్చి పర్యాటకులకు రక్షణగా ఉండేలా వారిని నియమించాలి.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- కనిగిరి

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ అధ్యక్షుడు పి.నరేంద్ర మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. 2022 పీఆర్సీ ఎరియర్స్ ఇవ్వాలన్నారు. జీతాలు వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బేసిక్ పే రూ.46వేలు ఇవ్వాలని ,కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయల ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అన్లిమిటెడ్ హెల్త్ కార్డు లివ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. బిల్లు కలెక్టర్లు, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్ల, ఎస్‌పిఎంలకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పీస్ రేట్‌ను రద్దు రద్దు చేయాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు హైస్కిల్డ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మార్క్, గురవయ్య, వేణుగోపాల్, హజరత్, మాల్యాద్రి, శ్రీను, నాగేంద్ర, పిచ్చయ్య, రమణయ్య, చంటి, టోపీవలి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దర్శి

ఎల్ఐసి ఎఓఐ నెల్లూరు డివిజన్ 6వ మహాసభను జయప్రదం చేయాలని డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటరావు కోరారు. స్థానిక ఎల్ఐసి కార్యాల యం వద్ద మహాసభకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఎఓఐ నిరంతరం ఏజెంట్ల సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక ట్రేడ్ యూనియన్, రిజిస్ట్రేషన్ కలిగిన యూనియన్ అని తెలిపారు. సేవ్ ఎల్ఐసి ప్రొటెక్ట్ ఏజెంట్స్ అనే వినాదంతో ఎల్ఐసి సంస్థను కాపాడండి, ఏజెంట్లను రక్షించండి అని ఏర్పడిన ఏకైక సంస్థ ఎల్ఐసి ఎఓఐ అని అన్నారు. పార్లమెంటు వద్ద ఆరు సార్లు ధర్నాలు చేసి పార్లమెంటు లోపల బయట ఎల్ఐసి ఏజెంట్లు కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతుందన్నారు. ఏజెంట్ల డిమాండ్ల కోసం ఈనెల 19న కందుకూరులోని యుటిఎఫ్ భవన్‌లో నిర్వహిస్తున్న నెల్లూరు డివిజన్ 6వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆర్. రామకోటిరెడ్డి, బ్రాంచి కార్యదర్శి ఎస్‌కె.కాలేబాషా, సిఐటియు డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఏజెంట్లు కెవి.పిచ్చయ్య, ప్రతాప్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎల్ఐసి ఎఓఐ నాయకులు

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామ సమీపంలోని పొలాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ రజియా సుల్తానా ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,110 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ సుబ్బారావు, పోలీసు సిబ్బంది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రక్షణ చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి చీమకుర్తి

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక కోరింది. స్థానిక డాక్టర్ వెంకటేశ్వర్లు నివాసంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర బీసీ రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 23 నుంచి 50 శాతం రిజర్వేషన్లు దామాషా ప్రకారం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు కవుత్ర రాఘవరావు, చల్ల అంకులు, జేఏసీ అధ్యక్షుడు బండ్ల కొండలరావు, బీసీ సంఘాల నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, కరేటి మోహన్, పిజపెదవీర నారాయణ, దోమల పుల్లయ్య, కోటా రాములు, కోదాడ ఆంజనేయులు, పరాల శ్రీను, దగ్గు సిద్ధయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎం సుబ్బారావు

గ్రామ సమైక్య సభ్యులకు అవగాహన

ప్రజాశక్తి -మద్దిపాడు

మన డబ్బులు, మన లెక్కలు యాప్ పై గ్రామ సమైక్య సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎపిఎం కాకుమాను సుబ్బారావు తెలిపారు. మండల పరిధిలోని బూరేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు డిఆర్‌డిఎ ద్వారా అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. శ్రీనిధి ద్వారా లోన్ తీసుకున్న ప్రతి సభ్యురాలు ఇకనుండి బ్యాంకులకు వెళ్ళకుండా నేరుగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రుణాలు చెల్లించవచ్చని చెప్పారు. ప్రతినెలా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి పారదర్శకత అలవర్చుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లక్ష్మి, విఓఎ అనూష, గ్రామ సమైక్య ప్రతినిధులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అండర్-19 ఎస్‌జిఎఫ్ కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగ బాల బాలికల ఎంపికలు శుక్రవారం నిర్వహించారు.ఈ ఎంపికలను డిఐఇఒ కె.ఆంజనేయులు.కళాశాల ప్రిన్సిపల్ ఎం సౌజన్య, చిగురుపాటి శేషగిరి, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ చింపారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి కత్తి శ్రీనివాసులు, విశ్రాంత ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, కళాశాల వ్యాయామ అధ్యాపకుడు కందికట్ల శంకర్రావు ప్రారంభించారు. ఎంపికలకు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, నామా చంద్రశేఖర్, దామోదర్‌రెడ్డి, జంషీర్ అబ్దుల్‌ల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

పెన్షన్ పంపిణీ డ్యూటీ మినహాయించాలి

ప్రజాశక్తి - వేమూరు

అంగన్‌వాడీలను పెన్షన్ పంపిణీ విధుల నుండి మినహాయించాలని కోరుతూ ఎంపిడిఒ పి రవి కుమార్‌కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి అగస్టిన్ మాట్లాడారు. ఈపాటికే పని భారం పెరిగి టెన్షన్‌తో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఐసిడిఎస్ విధులు మినహా మరే ఇతర పనులు అప్పగించవద్దని కోరారు. అంగన్‌వాడీలకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు సంబంధం లేని పనులు కేటాయించవద్దని కోరారు. ఆగష్టు 16న శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసారని గుర్తు చేశారు. సర్క్యులర్ జారీ చేసి రెండు నెలలైనా పెన్షన్ డ్యూటీలు రద్దు చేయలేదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె సువర్ణ, ఎం మేరీ, బొడ్డు జయప్రద, ఎం విజయదుర్గ, టి తిరుపతమ్మ పాల్గొన్నారు.

డయాలసిస్, ఎఆర్టీ కేంద్రాలు మంజూరు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి రవికుమార్

డయాలసిస్, ఎఆర్‌టి కేంద్రాలు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు మంజూరైనట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. త్వరలోనే ఈ రెండు కేంద్రాలకు అవసరమైన పనులు చేపడతామని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. కిడ్నీ రోగులకు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు ప్రకటించారు. ఈ రెండు కేంద్రాలకు భవన నిర్మాణాలు, ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన ఇతర వసతులు కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతామని తెలిపారు.

మాట్లాడుతున్న వాసిరెడ్డి అమర్నాద్

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కారంచేడు

విద్యార్థులు, పెద్దలు సెల్ ఫోన్లను వీలైనంత తక్కువగా వినియోగించాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు వాసిరెడ్డి అమర్నాథ్ అన్నారు. మనిషి జీవితం ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండాలంటే అది మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మండలంలోని వైఎన్ ఉన్నత పాఠశాల్లో గౌతమ బుద్ధ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత అవసరానికి నుంచి వాటికి బానిస అయ్యారని అన్నారు. వాటి వలన చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు జీవితం ఆందోళనకరంగా మారిందని అన్నారు. జీవిత లక్ష్యాలు చేజారి పోయే అవకాశం ఉందని చెప్పారు. సెల్ ఫోన్లు అధికంగా వాడటం వలన గేమ్ టంబ్, ట్రిగ్గర్ ఫింగర్, కార్పెల్ టనెల్ సెండ్రోమ్, టెక్స్ట్ నెక్, రౌండ్ షోల్డర్స్, డ్రాపింగ్ హెడ్ సిండ్రోమ్ తదితర వ్యాధులు వచ్చాయని చెప్పారు. ఈ వ్యాధుల వలన అనేకమంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడి ఇష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులే నిజమైన హీరోలని, వారిని చూసి జీవిత పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ప్రముఖులైన ఎపిజె అబ్దుల్ కలాం, ఎంఎస్ సుబ్బలక్ష్మి వంటి వారి జీవితాలను విద్యార్థులు చదవాలని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యార్లగడ్డ రాఘవయ్య, హెచ్ఎం సామ్రాజ్యం పాల్గొన్నారు.

పేదలపై అధిక వడ్డీలు అరికట్టాలి

ప్రజాశక్తి - రేపల్లె

నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అధిక వడ్డీలు రద్దుచేయాలని ఐఐఎఫ్ఎల్ సంస్థ మేనేజ్మెంట్‌తో సిపిఎం, ఐద్వా నేతలు చర్చలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా పట్టణంలో ఐఎఫ్ఎల్ మైక్రో ఫైనాన్స్ సంస్థ నుండి గృహ రుణాలు పొందిన పేదలు అధికవడ్డీలు కట్టలేక ఆందోళన నిర్వహిస్తున్న నేపథ్యంలో పేదల సమస్యలపై చర్చించారు. వడ్డీలు మినహాయింపు ఇవ్వాలని, ఈపాటికే అధికవడ్డీలు కట్టించుకున్నారని అన్నారు. సాధ్యమైన మేర వడ్డీ మినహాపు ఇప్పిస్తామని, మరోసారి పైవారితో చర్చించి నిర్ణయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈఎంఐలు కట్టమని ఒత్తిడి చేయమని చెప్పరు. రసీదు లేకుండా డబ్బు జమ చేయొద్దని, గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు రసీదులు ఇవ్వకుండా అవకతవకలకు పాల్పడినట్లు తమ దృష్టిలో ఉన్నట్లు తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, ఐద్వా నేతలు ఎస్‌కె షకీరా, కె నాంచారమ్మ, ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి ధనమ్మ మాట్లాడుతూ రసీదులు ఇవ్వకుండా పేదల దగ్గర డబ్బు వసూలు చేసే రుణ రికవరీ ఉద్యోగులు, ఏజెంట్లను నీలతీయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఒత్తిడి చేసి అధిక వడ్డీలు కట్టాలని భయ భ్రాంతులకు గురి చేయాలనుకున్న మైక్రో ఫైనాన్స్ ఇతర వడ్డీ వ్యాపారులపై పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఐఐఎఫ్ఎల్ యాజమాన్యం వడ్డీ రద్దు పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు చెందిన కూచిపూడి బసవమ్మ, కొక్కిలిగడ్డ దుర్గప్రసాద్, కర్రీ మోషేకంచర్ల, సింధుదేవి, బి రమేష్, చిప్పల కృష్ణంరాజు, ఎస్‌కె షాబీర్యానిసా, గురవమ్మ, సిపిఎం, ఐద్వా నేతలు కె రమేష్, డి అగస్టిన్ పాల్గొన్నారు.

ఐఐఎఫ్ఎల్ మేనేజ్మెంట్‌తో సిపిఎం, ఐద్వా నేతలు చర్చలు

విద్యార్థికి సీఎం చంద్రబాబు అభినందన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు పీఎంశ్రీ జెడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి సిహెచ్ పవన్ గోపికృష్ణను సిఎం చంద్రబాబు శుక్రవారం అభినందించారు. ఈనెల 7న జీఎస్టీ సేవింగ్స్ అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 17న కర్నూలులో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖిగా మాట్లాడే అవకాశాన్ని పవన్ గోపికృష్ణకు కల్పించారు. ప్రధానితో మాట్లాడి మెప్పు పొందిన విద్యార్థిని సిఎం చంద్రబాబు అభినందించారు. విద్యార్థిని హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత, చింతల సహదేవుడు, బొప్పుడి నాగేశ్వరరావు అభినందించారు.

మార్టూరు రూరల్ : జీఎస్టీ సేవింగ్స్ అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో మండలంలోని బొల్లాపల్లికి చెందిన శాతరాజు పవన్ గోపికృష్ణ రాష్ట్రస్థాయి విజేతగా ఎంపికై ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనకు వచ్చిన సందర్భంగా పిఎంతో ముఖాముఖిలో పాల్గొనడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

విద్యార్థిని అభినందిస్తున్న సిఎం చంద్రబాబు, లోకేష్

సాగర్ కాలువకు గండి..పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - పంగులూరు

సాగర్ కాలువకు గండిపడి పొలాల్లోకి నీరు ప్రవహిస్తుంది. అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో పొలాలు తడిసిపోతున్నాయి. మండలంలోని నూజిలపల్లికి దక్షిణం వైపున రావినూతల 3ఆర్ మైనర్ కాలువ వెళ్లే ఒంగోలు రోడ్డులో వేసిన తూములు పూర్తిగా చెత్తా, చెదారం, మట్టితో నిండిపోయాయి. నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది. నీరు ఈ తూముల గుండా ప్రవహించకపోవడంతో గత రెండు నెలల నుండి ఈ మైనర్ కాలువ గట్లపై గుండా నీరు పొర్లిపోతుంది. ఈ విషయం ఎన్ఎస్పి అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. నీరు కాలువ కట్టపై ప్రవహించటంతో కట్ట బలహీనపడింది. శుక్రవారం ఉదయం ఈ కాలువ కట్ట తెగిపోయి నీరు ఏకంగా గండి గుండా పొలాల్లోకి వెళుతుంది. దీంతో పొలాలు నీళ్లతో నిండిపోయాయి. రబి సీజన్లో వ్యవసాయం చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్న సమయంలో కాలువ కట్ట తెగిపోయి, నీరు పొలాలపై పడటం ఇబ్బందిగా ఉందని, వ్యవసాయానికి ఆటంకంగా ఉందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కాలువ కట్ట గండిని పూడ్చి, తూములకు అడ్డుపడ్డ చెత్తా, చెదారం తొలగించాలని, నీరు యధావిధిగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సాగర్ కాల్వ తెగి పొలాల్లో నీరు ప్రవహిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - చీరాల

ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాను సారం నిర్వహిస్తున్నామని టిడిపి యువనేత గౌరీ అమర్నాథ్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఆయా అర్జీలు సంబంధిత విభాగాలకు పంపించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 90 అర్జీలు అందగా వాటిలో పెన్షన్ కోరుతూ 20, ఇళ్ల స్థలాల కోసం 65, ఇతర సమస్యలపై 5 అర్జీలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు గంజి పురుషోత్తం, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కౌన్సిలర్లు సత్యానంద, నాగలక్ష్మి, గాయత్రి పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న గౌరీ అమర్నాథ్

వినతి పత్రం అందజేస్తున్న రైతులు

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరంకు చెందిన 35 మంది రైతులు తాము పండించిన వరి ఎన్నార్ బీపీటీ విత్తనాల్లో ఎక్కువగా బెరుకు కల్తి వచ్చిందని, దీనికి సంబంధించి రైతు సంఘం జిల్లా నాయకులు వేములపల్లి వెంకట రామయ్యతో కలిసి రైతులు ఎఒ సురేంద్రబాబును కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గత పది రోజులు క్రితం నుండి ఎన్నార్ వరి విత్తనాల్లో బెరుకు ఉందని రైతులు మొర పెట్టుకుంటే పట్టించుకోకుండా గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చిన వెంటనే సంబంధిత అధికారులు ఆ గ్రామానికి వచ్చారని, పరిశీలించి నిజమేనని ఎఒ ఒప్పుకున్నారని అన్నారు. వారం రోజులు సమయం కావాలని ఎన్నార్ పరిశోధన కంపెనీ వాళ్లతో మాట్లాడాలని అడగడంతో రైతులు గడువు ఇచ్చారని, తీరా పది రోజులు గడిచిన తరువాత తమకు సంబంధం లేదని ఎన్నార్ సంస్థ చేతులెత్తేసిందని తెలిపారు. రైతులు పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్ల నాగరాజు, బోనిగల సుబ్బారావు, అనంతవరంకు చెందిన రైతులు ధూళిపాల రవి, జాలాది రంగారావు, ధూళిపాల చిన్న, నాగళ్ళ కృష్ణారావు, కొల్లూరు నాగ శ్రీధర్, రాంబాబు, నాని, అశ్విని, శేఖర్, రామ కోటయ్య, వాసు, రామారావు, కుటుంబరావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నరేంద్రవర్మ

అంతర్గత రహదారులకు మహర్దశ

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్‌డిఎ కూటమి పాలనలో అంతర్గత రహదారులకు మహర్దశని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని నందిరాజు తోటలో శివాలయం నుండి జిబిసి రోడ్డుకు వరకు రూ.60 లక్షలతో నిర్మించే అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఆయన శుక్రవారం శంఖుస్తాపన చేస్తారు. నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.14.75 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆయా నిధులతో రహదారులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బొంతు శివసాంబిరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి వేటపాలెం

స్థానిక జెడ్‌పి బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 100 మందికి జీవశాస్త్ర ఉపాధ్యాయనిలు కె సరళాదేవి, జి గురుమణి ఉచితంగా స్టడీ మెటీరియల్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం దేవరకొండ సరోజిని మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన బ్లూప్రింట్ ప్రకారం తయారు చేయబడిన బయాలజీ స్టడీ మెటీరియల్ విద్యార్థులు అందరూ ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో డి లక్ష్మీనారాయణ, ఎల్ అంజమ్మ, ఎం రాంబాబు, పి సునీత పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
శనివారం 18 అక్టోబర్ 2025

సిఎంని కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఏపీ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఆయన గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వాటిని పరిష్కారం చేయాలని వినతి పత్రం అందజేశారు. పరిష్కారానికి కృషి చేస్తానని సిఎం హామీ ఇచ్చారు.

సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

చెకుముకి సంబరాలను విజయవంతం చేయండి

జనవిజ్ఞానవేదిక పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈ నెల 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం కానున్నాయని జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు యు.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే సంబరాలు నాలుగు దశల్లో జరుగుతాయని, మొదటి దశగా ఈ నెల 18న 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రశ్నాపత్ర పరీక్ష పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేసి, ముగ్గురు విద్యార్థులను పాఠశాల జట్టుగా నవంబర్ 1న జరిగే మండల/పట్టణ స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు పంపాలని సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మక శక్తిని వెలికి తీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జెవివి నాయకులు తెలిపారు. గత 36 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దక్పథంతో సమాజ నిర్మాణం కోసం కషి చేస్తోందని, విద్యార్థుల్లో శాస్త్రం పట్ల ఆసక్తి పెంచే లక్ష్యంతో చెకుముకి సైన్స్ సంబరాలు ఆవిర్భవించాయని చెప్పారు. ఈ నెల 18న జరిగే పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులు చురుకుగా ముందుకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు 8309335057, 9948220868 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

కిల్కారీ సేవలను వినియోగించుకోండి

డిఎంహెచ్‌ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని గర్భిణీలు, బాలింతలు కిల్కారి సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక డిఎం,హెచ్‌ఒ కార్యాలయంలో జిల్లా స్థాయి ఆశ నోడల్ ఆఫీసర్స్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో కిల్కారి సేవలు, 'ఆడపిల్లను పుట్టనిద్దాం- ఆడపిల్లని చదివిద్దాం'పై అవగాహనా సదస్సు నిర్వహించారు. డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ కిల్కారి కాల్ వచ్చినపుడు ప్రతి సమాచారాన్ని పూర్తిగా గర్భిణీలు, బాలింతలు వినేటట్లు చేయాలని, ఈ విషయమై వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్‌ని ప్రవేశపెట్టిందన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (పిసి, పిఎన్‌డిటి యాక్ట్ 1994-రూల్స్ 1996) చట్టాన్ని అతిక్రమిస్తే మొదటి తప్పుకు 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000లు జరిమానా విధిస్తారన్నారు. రెండో సారి తప్పు చేస్తే .5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తారన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసిన వైద్యులకు -మొదటి తప్పుకు 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.50,000/- జరిమానా, - రెండోసారి తప్పు చేస్తే 5 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానాతో పాటు భారత వైద్యమండలిలో వైద్య ధవీకరణ పత్రం రద్దు చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ, ఆరోగ్య విద్య విస్తరణ అధికారి దాసరి శ్రీనివాసులు, డిసిఎం రాజేశ్వరి, కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.రాజు పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

'క్రమబద్ధీకరణ'కు దరఖాస్తు చేసుకోని..

ప్లాట్ల తొలగింపు

- సదరు సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో చేరుస్తాం..
- కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వం ఇచ్చిన అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ కార్యక్రమం కింద ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని లేఅవుట్లలోని ప్లాట్లను తొలగిస్తామని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలియజేశారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల రెగ్యులరైజేషన్ నిబంధనలు జి.ఒ.యం.యస్ నెం.10, (08-01-2020)కి సవరణలు చేస్తూ ప్రభుత్వం జి.ఒ.యం.యస్ నెం. 134, తేది. 26-07-2025 జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వులలో ముఖ్యంగా ప్లాటు లేఅవుట్ తుది గడువును తేది.31-08-2019 నుండి 30-06-2025 వరకు పొడిగించిందన్నారు. అనధికార లేఅవుట్లోని కనీసం ఒక ప్లాట్, కటాప్ తేదీకి ముందు అంటే 30-06-2025కి ముందే రిజిస్టర్ అయి ఉండాలన్నారు. జి.ఒ. నెం.134, అమలు తేదీ.26-07-2025 నుండి 90 రోజులు లోపు ప్లాటు లేఅవుట్ రెగ్యు లరైజేషన్ కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కసదరు అనధికార ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోని ప్లాట్లను శుక్ర వారం నాడు తొలగించినట్లు తెలి పారు. ప్రతిరోజూ అనధికార లేఅవుట్ల లోని ప్లాట్ల హద్దు రాళ్ల ను, రోడ్లను, కరెంటు స్తంభాలను తొలగించటమే కాకుండా సదరు సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో చేరుస్తామని కమిషనర్ తెలిపారు.

ప్లాట్లను తొలగిస్తున్న నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు

టపాసుల తయారీ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు, ఒంగోలు సిటీ

ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మద్దిపాడు మండలంలోని సీతారాంపురం కోష్టాలు, మద్దిపాడు గ్రామ శివారులోని ఫైర్ క్రాకర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌ని ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు ఎస్ఐ మద్దిపాడు జి.వెంకట్‌తో కలిసి శుక్రవారం తనికీ చేశారు. ఈ తనిఖీలలో సీతారాంపురం కోష్టాల నందు మూసివేయబడిన యూనిట్‌లో ఎటువంటి బాణసంచా తయారు చేయకూడదని దాని యజమానికి చెప్పారు. మద్దిపాడు పరిసరాలలోని బాణసంచా తయారీ కంపెనీ వారికి ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అక్కడ వారు ఏర్పాటు చేసుకున్న సురక్షితమైన పరికరాలని వాటి పనితీరును పరిశీలించారు. ఏదైనా పరిమితికి మించి మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచితే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతి లేకుండా అమ్మితే చర్యలు

ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలో సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లో ఎవరైనా అనుమతి లేకుండా దీపావళి టపాసులు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా దీపావళి మతాబులు అమ్మే వ్యాపారం తాత్కాలికంగా చేయాలని అనుకుంటే తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్‌ని పొందాలన్నారు. ఎవరైనా పర్మిషన్ లేకుండా టపాసులు అమ్ముతున్నట్లయితే సిఐ నెంబర్ 91211 02130కు ఫోన్ చేయాలని కోరారు.

తయారీ కేంద్రాలలో తనిఖీ చేస్తున్న సిఐ శ్రీకాంత్‌బాబు

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరంలోని కొత్త మామిడిపాలెం జిటిఎస్‌లో తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ తీరుపై, సేకరణపై ఐటిసి బృందానికి ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రజల నుంచి చెత్త సేకరించే విధానం, దానిని తడి, పొడి చెత్తగా వేరు చేసే తీరు, చెత్త నుంచి ఎరువు తయారీ విధానంపై ఐటిసి బృందానికి వివరించారు. ఈ సందర్భంగా సుజాతనగర్‌కు వెళ్లి.. క్షేత్రస్థాయిలో చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఐటిసి తరపున సుమారు 100 మంది వాలంటీర్లు త్వరలో ప్రజలకు తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తారని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. వారంలో కొన్ని రోజులు తడి చెత్త, మరికొన్ని పొడి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లలోనే చెత్తను ఎరువుగా మార్చే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్‌వైజర్లు పిచ్చయ్య, బాజ్జీ, సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరే చేసే విధానాన్ని వివరిస్తున్న కమిషనర్

ఆ తహశీల్దార్లపై కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి కేసులలో రిపోర్టులు పంపని తహశీల్దార్లపై కేసులు నమోదు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. శుక్రవారం డిఆర్‌ఒను ఆయన ఛాంబర్‌లలో కలసిన నీలం నాగేంద్రరావు ఆయన ఛాంబర్లో కలిసి, ఎస్‌సి, ఎస్‌టి చట్టం కేసుల పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్‌పై నీలం నాగేంద్రరావు చర్చించారు. జిల్లాలోని మెజారిటీ తహశీల్దార్లు ఎస్‌సి, ఎస్‌టిల పట్ల నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు కేసుల విషయాలను డిఆర్‌ఒ దృష్టికి తేగా.. ఆయన పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు.

డిఆర్‌ఒకు అర్జీ ఇస్తున్న నీలం

పాకల బీచ్‌కి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

శింగరాయకొండ సమీపంలోని పాకల బీచ్‌కి ప్రతి ఆదివారం ప్రత్యేక బస్సులు సర్వీసులు నడుపుతున్నట్లు ఒంగోలు డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఆదివారం నుంచి ప్రతి ఆదివారం నిర్వహించబడుతున్న ఈ బస్సులలో పెద్దలకు రూ.55, పిల్లలకు రూ.30 ఛార్జీ ఉంటుందన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఆధార్ కార్డు చూపించి ఉచిత టిక్కెట్ పొందవచ్చని తెలిపారు. ఒంగోలు నుంచి ఉదయం 7 నుంచి రాత్రి 8 వరకు ప్రతి గంట గంటకు, పాకల నుండి ఒంగోలు ఉదయం 8:45 నుంచి రాత్రి 8:15 వరకు ప్రతి గంటకూ సర్వీసులు ఉంటాయని, పర్యాటకులు ఈ బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహ-పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ భవనం మెయిన్ కమిటీ రూమ్‌లో గహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన కమిటీ సభ్యులతో కలసి 'పట్టణ ప్రాంతాలలో జనగణన ప్రమాణాలు నిర్వచించడం' విషయంపై సమావేశం జరిపారు. సమావేశంలో గహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 2 గంటల నుంచి గృహ - పట్టణ సంబంధిత సంస్థల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో "ఢిల్లీ నగరంలో ప్రభుత్వ భూములు కేటాయింపు" విషయంపై చర్చలు జరిపారు. సమావేశంలో ప్రతినిధులు చేసిన చూచనలను, కోరిన అంశాలను సంబందిత శాఖలకు సిఫార్సు చేసి, వాటిని అమలయ్యేలా చూస్తానని మాగుంట తెలియజేశారు.

పారిశ్రామిక రంగంలోనూ మహిళల అభివృద్ధి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహిళలు విద్యతో పాటు పరిశ్రమల రంగంలోనూ ముందుకు సాగి ఆర్థికంగా స్వావలంబణ సాధించాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి బి.శ్రీనివాసరావు సూచించారు. ఒంగోలులో జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు జరిగింది. ముఖ్యఅతిథిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు తమకు లభించిన శిక్షణను ఉపయోగించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలన్నారు. ప్రభుత్వాలు పి.ఎం.ఈ.జి.పి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివద్ధి పథకాల ద్వారా రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నాయన్నారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటే కుటుంబ, సామాజిక స్థాయిలోనే కాకుండా జిల్లా పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునిస్తారని అన్నారు. కార్యక్రమంలో శివసాయి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, జనశిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామ్ సునీల్ అధ్యక్షత వహించగా, హరికృష్ణ, సంస్థ సిబ్బంది శివకష్ణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు ముఖ్య అతిథుల ద్వారా సర్టిఫికెట్లు అందజేశారు.

విద్యారంగంలో తగిన న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెనుకబడిన ప్రకాశం జిల్లాకు విద్యా రంగంలో తగిన న్యాయం చేయాలని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌కు వినతిపత్రం పంపారు.

'అనగాని' చొరవతో రోడ్ల అభివృద్ధి

ప్రజాశక్తి - నిజాంపట్నం

మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి పనులు ఊపందుకున్నా యని బిసి సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చవట్ల గంగరాజు అన్నారు. రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. రేపల్లె, తుమ్మల, గంగడిపాలెం డబుల్ రోడ్డు విస్తరణకు సీఆర్ఐఎఫ్ నిధులు రూ.49 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బండికాయలవోటు, పోటుమెరక, గొడపాలెం, పిల్లలవారిపాలెం గ్రామాలకు కొత్త రోడ్ల నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. వీరంకివారిపాలెం, రాజోలు, రేపల్లె, నిజాంపట్నం, ఉప్పుడి రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. దీంతో తీరప్రాంతంలో తళతళ మెరు స్తున్న బీటీ రోడ్లతో గుంతల రోడ్ల సమస్యలు తీరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి అంటే అనగాని అని ప్రజలు ప్రశంసిస్తున్నారని చెప్పారు. టిడిపి నేత అనగాని శివప్రసాద్, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య తరుపున మంత్రి సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పేపర్ రైటింగ్‌పై వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో పేపర్ రైటింగ్ అనే అంశంపై 3 రోజుల వర్క్ షాపు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థులకు పేపర్ రైటింగ్‌పై వర్క్ షాపును నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. వి లక్ష్మి సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ పి ఉదయ కిరణ్, ప్రాజెక్ట్ ఇంజినీర్, టిఆర్ టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సిఎస్ఇ హెచ్ఒడి పి హరిణి తెలిపారు. వి లక్ష్మి ఈ వర్క్‌షాపులో విద్యార్థులు, అధ్యాపకుల్లో రీసెర్చ్ పేపర్ల రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ప్రామాణికమైన టెక్నికల్ పేపర్స్‌ను రాయడం, దాన్ని ప్రచురణకు సిద్ధం చేయటం, సరైన జర్నల్స్ లేదా కాన్ఫరెన్స్‌లలో సమర్పించటం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు పాల్గొన్నారు.

పంగులూరులో నేత్రదానం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంగులూరులో నేత్రదానం శుక్రవారం చేశారు. గ్రామానికి చెందిన పెంట్యాల వెంకటనారాయణ మృతి చెందారు. ఆయన నేత్రాలను పెదకాకా ని శంకర నేత్రాలయం వైద్య బృందం వచ్చి నేత్రాలు సేకరించారు. నేత్రదానం చేయటంలో సహకరించి చిన వెంకటనారాయణ కుటుంబ సభ్యులను రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు అభినందించారు. కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ వైద్య బృందంతో పాటు రోటరీ క్లబ్ మెడికల్ క్యాంపు చైర్మన్ చిలుకూరి వీర రాఘవయ్య, రాయిని వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే యజమానిపై కేసు

ప్రజాశక్తి -రేపల్లె

మైనర్లు వాహనాలు నడిపేందుకు ఇస్తే యజమానిపై కేసు నమోదు చేస్తామని సిఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. లైసెన్సు లేకుండా డ్రైవ్ చేస్తున్న 20 మంది మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వొద్దని అన్నారు. ప్రమాదం జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం, తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. నిబంధనలకు లోబడి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

ప్రజాశక్తి - సంతమాగులూరు

సంతమాగులూరు ఎస్టీ కాలనీలో 2021 డిసెంబర్ 31న జరిగిన భార్యను కిరాతకంగా హత్య చేసిన నిందితుడు రావూరి వెంకటనారాయణకు ఒంగోలు పిడిఎం జడ్జి ఎ భారతి శుక్రవారం జీవిత ఖైదు, రూ.8 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కాలనీకి చెందిన వెంకటనారాయణ తన రెండవ భార్య మరియమ్మ (31)పై అనుమానంతో చంపాలనే ఉద్దేశంతో ఇంట్లో ఉన్న సుబాబుల్ కర్ర నరికే కత్తి తీసుకుని పాశవికంగా దాడి చేసి హతమార్చాడు. అంతేగాక శవం కనిపించకుండా భుజాన వేసుకుని గ్రామ సమీపంలోని మల్లారెడ్డి పొలం వద్ద గల పంట కాలువలో పడవేశి ఇంటికి వచ్చాడు. ముద్దాయి అల్లుడు రాచూరి ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ జి శివన్నారాయణ కేసు నమోదు చేశారు. అప్పటి అద్దంకి సిఐ ఎం రాజేష్ కేసు దర్యాప్తు చేసి, ముద్దాయిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి సమగ్రంగా కేసు దర్యాప్తు పూర్తి చేసి ముద్దాయిపై న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఒంగోలు కోర్టులో కేసు విచారణకు రాగా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు పర్యవేక్షణలో సంతమాగులూరు సిఐ కె వెంకటరావు, ఎస్ఐ పట్టాభిరామయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వి రాఘవరావు, కోర్టు కానిస్టేబుల్ కె శ్రీను సాక్షులను సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచడం, సాక్ష్యాధారాలతో నిరూపించడం వల్లనే నిందితుడికి శిక్ష పడినట్లు తెలుస్తోంది. నేరం చేసిన వారికి న్యాయ స్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని ఎస్పీ బి ఉమా మహేశ్వర్ తెలిపారు.

వికలాంగుల రోస్టర్ వెరిఫికేషన్‌లో నిర్లక్ష్యం

ప్రజాశక్తి - వేటపాలెం

వికలాంగులు, ట్రాన్స్‌జెండర్, వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి రవీప్రకాశ్‌రెడ్డి అక్టోబర్ 14న జారీ చేసిన ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల యూనిట్ కార్యాలయాలు, విశ్వ విద్యాలయాల రోస్టర్ రిజిస్టర్లను పరిశీలించి, వికలాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలు అక్టోబర్ 18లోపు సమర్పించాల్సి ఉంది. ఈ ఆదేశాలపై అధికార యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యం పరాకాష్ఠకు చేరింది. ప్రభుత్వం స్పష్టంగా రోస్టర్ రిజిస్టర్లను పరిశీలించి సరైన వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించినా చాలా జిల్లాల్లో ఉన్నతాధికారులు ఆ లేఖను పట్టించుకోలేదు. కొందరు అధికారులు ఇంత తక్కువ సమయంలో పూర్తి స్థాయి రోస్టర్ వెరిఫికేషన్ సాధ్యం కాదని అంగీకరిస్తున్నా పైస్థాయి నుండి సమన్వయం లేకపోవడంతో సహాయ సంచాలకులు ఒత్తిడికి గురవుతున్నారు. దశాబ్దాల నియామకాలు ప్రతిబింబించే పత్రాలు, ఒక్కో విభాగంలో వందల సంఖ్యలో పోస్టులు, నియామక చరిత్రలు ఉండటంతో వాటిని ఒక్కరోజులో పరిశీలించడం అసాధ్యం. అయినప్పటికీ కొంతమంది అధికారులు కేవలం ఒకరోజులో రోస్టర్ వెరిఫికేషన్ పూర్తి చేయమని ఆదేశించడం, అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చాటుతోంది. సంక్షేమ విభాగంలోని అధికారులు మాట్లాడుతూ రోస్టర్ వెరిఫికేషన్ అంటే ఒక గణాంక ప్రక్రియ మాత్రమే కాదని, ఇది వికలాంగుల హక్కులకు సంబంధించిన సున్నితమైన అంశం. దీన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ వ్యవస్థపైనే ఉంది. కానీ ఇప్పుడు తగిన ప్రాముఖ్యత కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా వికలాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ ఖాళీల నిజమైన స్థితి వెలుగులోకి రావడం ఆలస్యమవుతుంది. త ద్వారా ప్రత్యేక నియామక డ్రైవ్‌ను పొడిగించేందుకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. నిపుణులు హెచ్చరిస్తూ సంక్షేమ శాఖ ఆదేశాలు ఫార్మాలిటీగా కాకుండా నిజమైన ఉద్దేశంతో అమలు చేయాలి. కనీసం వారం రోజుల సమయం ఇచ్చి పూర్తి స్థాయి వెరిఫికేషన్ జరిపితేనే సమగ్ర నివేదిక వెలువడుతుందని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా తెలిపారు. ఉన్నతాధికా రులు కలుగ చేసుకుని దివ్యాంగుల రోస్టర్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కోరారు.

శిథిలావస్థలోని పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు ప్రాథమిక పాఠశాల (డికె రోడ్డు)ను అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ పాఠశాల్లోని రెండు తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని తొలగించి కొత్త గదులు నిర్మించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అధికారులకు తెలిపారు. ఎపిసి నాగిరెడ్డి శిథిలావస్థలోని తరగతి గదులు పరిశీలించారు. నాడు – నేడు 2వ విడతలో నిధులు ఎంత మంజూరయ్యా యని, ఎంత విడుదల అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు నిధులు రూ.18 లక్షలు మంజూరు కాగా రూ.6లక్షలు మాత్రమే విడుదల అయ్యాయని తెలిపారు. పాఠశాల ప్రాంతం నుండి ఒక విద్యార్థి మాత్రమే ప్రవేట్ పాఠశాలకు వెళతుండగా మిగతా

పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలకు రావడం సంతోషకరమని అన్నారు. రెండు తరగతి గదుల నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఈఈ నాగజ్యోతి, ఎంఇఒ గోగుల వీరాంజనేయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రకృతి వ్యవసాయాన్ని సమాజానికి ఎంతో మేలు చేస్తుందని ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కారుమూరులో ప్రకృతి వ్యవసాయ కషాయాల ఇన్పుట్ షాప్ నందు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లద్దె పురుగు, కాయ తొలుచు, పురుగు కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, రబ్బర్ పురుగు అన్ని రకాల పురుగులకు నివారణగా కషాయాన్ని ఎలా తయారు చేయాలో రైతులకు వివరించారు. దశపర్ణి కషాయం తయారు చేసి రైతులకు చూపించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్‌పిలు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రమేష్, సామ్రాజ్యం పాల్గొన్నారు.

ప్రయాణికుల ఇక్కట్లు

ప్రజాశక్తి - పర్చూరు

ఆర్టీసీ బస్సు టైరు పంక్చరై బస్సు నిలిచి పోవడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడిన సంఘటన శుక్రవారం పర్చూరు, చిలకలూరిపేట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. చీరాల నుండి నరసరావుపేట వెళ్తున్న ఆర్టీసీ బస్సు పర్చూరు సమీపంలో జాతీయ రహదారిపై నిలిచిపోయింది. తక్షణమే డ్రైవర్ అప్రమత్తమై బస్సు రోడ్డుపక్కన నిలిపారు. బస్సులో 70 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. కొందరు అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఆటోలు, ఇతర వాహనాల్లో పర్చూరు చేరుకున్నారు. ఇక్కడి నుండి గమ్య స్థానాలు చేరుకున్నారు. బస్సు సమస్య పరిష్కారానికి మెకానిక్ సిబ్బంది అక్కడకు చేరుకుని మరమత్తులు నిర్వహించారు.

బ్యూటీ పార్లర్ సందర్శించిన విద్యార్థులు

ఇండస్ట్రియల్ విజిట్‌లో విద్యార్థులు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వృత్తి విద్యలో భాగంగా గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఫస్ట్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. బ్యూటీ అండ్ వెల్‌నెస్ ట్రేడ్ విద్యార్థులు అనూ తేజ బ్యూటీ పార్లర్ శుక్రవారం సందర్శించారు. బ్యూటీ పార్లర్‌లో నిర్వహించే ఫేషియల్, హెయిర్‌స్టైల్, పెడిక్యూర్, మెనిక్యూర్ వంటి బ్యూటీ సేవలపై అవగాహన, ప్రాయోగిక పరిజ్ఞానం పొందారు. భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలపై ప్రేరణ కల్పించే ఉద్దేశ్యంతో విజిట్ నిర్వహించామని హెచ్ఎం కె కవిత అన్నారు. వృత్తి ఉపాధ్యాయురాలు జె శ్రీ విద్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్‌బాబు

20 లోపు అభ్యంతరాలు తెలపాలి

ప్రజాశక్తి - రేపల్లె

అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాల అంచనాలు తయారు చేసినట్లు, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 20లోపు తెలపాలని ఎఒ ఎ మహేష్ బాబు కోరారు. మండలంలోని కామరాజుగడ్డ, చౌడాయపాలెం, విశ్వేశ్వరం, పిరాట్లంక గ్రామాల్లో నష్టపోయిన పొలాలను విఆర్ఒ, విఎఎ, పంచాయతీ సెక్రెటరీ, విలేజ్ సర్వేయర్ టీమ్స్ ద్వారా అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు. సోషల్ ఆడిట్ కోసం సచివాలయం, రైతు సేవ కేంద్రాల్లో రైతుల సమక్షంలో డిస్‌ప్లే చేసినట్లు తెలిపారు. ఆ జాబితాపైన ఏవైనా అభ్యంతరాలు ఉంటే 20లోపు తెలపాలని అన్నారు. అభ్యంతరాలు లేని ఎడల ఆ జాబితా ఫైనల్ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.

పత్రికాస్వేచ్ఛను కాపాడాలి

ప్రజాశక్తి - నగరం

సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి, ఇతర రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, వేధింపులు ఆపాలని, పత్రిక స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జర్నలిస్టు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దారు జి నాంచారయ్యకు వినతి పత్రం అందజేశారు.

రహదారి లేక నీటిలోనే నడుస్తున్న సుబ్బారావు

రోడ్డు లేక నీటిలోనే తప్పని నడక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన దక్షిణ దళితవాడలో గృహాలకు వెళ్లే రోడ్డు సరిలేక నానా అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. రాచూరుకు వెళ్లే రోడ్డు ప్రక్కనున్న దళితవాడను ఆనుకొని ఉన్న చెరువు కట్ట పూర్తిగా తెగిపోయి గృహాలకు వెళ్లడానికి వీలు లేక నీటిలోనే దిగి వెళ్లాల్సి వస్తుందని గ్రామానికి చెందిన నందిపాగ సుబ్బారావు వాపోయాడు. తమ పరిస్థితిని అనేకసార్లు పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులకు వివరించినప్పటికీ పట్టించుకున్న నాధుడు లేదని వాపోయాడు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చి గెలవగానే మాఇళ్లకు రహదారి ఏర్పాటు చేస్తామని మాటలు చెప్పి ఓట్లు దండుకున్న అనంతరం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కనీసం రాకపోకలకు వీలుగా రహదారి ఏర్పాటు చెయ్యాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన మానిటరింగ్ కమిటీ

'విజిలెన్స్ మానిటరింగ్' నిర్వహించాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా క్యాలెండర్ రూపొందించామని కలెక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పరిధిలో అనుసరించాల్సిన ఎస్‌సి, ఎస్‌టి (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989 అమలు స్థితి, బాధితుల పునరావాసం, న్యాయ సహాయం వంటి అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులు డి పోతురాజు, వి భగవాన్ దాస్, కె వెంకట ప్రసాద్, యు సుధాకర్, డి ఇమ్మాన్యుయేల్, ఎ రాజా, ఎస్ సల్మాన్ షాడోస్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా టపాసులు అమ్మొద్దు..

ప్రజాశక్తి - పంగులూరు

ఎస్‌ఐ వినోద్ బాబు

దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా అనుమతి లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు శుక్రవారం తెలిపారు. దీపావళి మందుల దుకాణాలు ప్రారంభించి, అమ్మకాలు జరుపుతుంటారని, అలాంటి వారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని అన్నారు. రెవెన్యూ, పోలీసు, ఫైర్ ఏదో ఒక శాఖ ద్వారా అనుమతి ఉండాలని అన్నారు.

ఐటిఐ కళాశాల విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గూడవల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాల్లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో నెల రోజులుగా ఈ నెక్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ఉన్నతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఆంగ్లభాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, ఇంటర్వ్యూలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, జనరల్ సైకాలజీ తదితర అంశాలపై ట్రైనర్, చేంజ్ మేకర్ రామకృష్ణారెడ్డి చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ ఎ శ్రీనివాసరావు, జి శివ సుబ్రహ్మణ్యం, వై అర్జునరావు, కె దివ్య పాల్గొన్నారు.

ఆరేపల్లిలో వరి పైరు పరిశీలిస్తున్న ఎఒ ఎండి ఫారూఖ్

వరిపైరులో సుడిదోమ తెగులు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి వరి పంటలో చీడ పీడలు వ్యాపించే అవకాశం ఉన్నదని రైతులు జాగ్రత్తగా పరీక్షిస్తూ ఉండాలని ఎఒ ఎండి ఫారుక్ రైతులకు సూచించారు. ఆరేపల్లి, తూర్పుపాలెంలో వరి పైరు పరిశీలించారు. ప్రస్తుతం వరి 60 నుండి 80 రోజుల దశలో ఉందని అన్నారు. అక్కడక్కడ పాము పొడ తెగులు, సుడిదోమ లక్షణాలు కనిపించాయని, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులివరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు నేడు 3వ శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మరమ్మలు, అభివృద్ధి పనులు కారణంగా విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఎఇ డి శ్యామ్ సుధాకర్ బాబు తెలిపారు.

పేదలకు వైద్య విద్య దూరం చేయడమే..

సంతకాలు సేకరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు అనేక ప్రయోజనాలు పొందారని ప్రస్తుత ప్రభుత్వం పథకాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వైసిపి నాయకులు వడ్డవల్లి ఆంజనేయులు, వైకుంఠ సుబ్బారావమ్మ, జ్యోతిలక్ష్మి లావణ్య పేర్కొన్నారు. పట్టణంలోని 3, 4, 6 వార్డుల్లో వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ శుక్రవారం నిర్వహించారు. వార్డుల్లో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. వైసిపి నాయకులు గునుపూడి రఘురాం గుప్తా, కౌన్సిలర్లు బాలు, ఉడత సురేష్, అనీల్ పాల్గొన్నారు.

వేటపాలెం : కూటమి ప్రభుత్వం వైద్య కాలేజీలు ప్రైవేటీకరణను నిరసిస్తూ మండలంలోని దేశాయిపేటలో కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ నిర్వహించారు. వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మాట్లాడారు. వైద్య కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని ప్రజలను కోరారు. వైసిపి నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవ పున్నారెడ్డి పాల్గొన్నారు.

చీరాల : ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరిస్తూ తీసుకున్న నిర్ణయం దుర్మార్గమని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా రామకృష్ణాపురంలో రచ్చబండ నిర్వహించారు. వైసిపి డాక్టర్స్ సెల్ సెక్రెటరీ డాక్టర్ బాబూరావుతో కలిసి సంతకాల సేకరణ ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవ పున్నారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

తల్లిదండ్రులపై కోపంతో బయటికొచ్చిన బాలిక

ప్రజాశక్తి - చీరాల

తల్లిదండ్రులపై కోపంతో ఇంటి నుండి బట్టలు సర్దుకుని లగేజీతో బయటికి వచ్చిన బాలికను శక్తి టీం గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన ఘటన పట్టణంలో శుక్రవారం జరిగింది. పోలీసు ప్రధాన కార్యాలయం నుండి అందిన వివరాల ప్రకారం చీరాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది, మానవతా దృక్పథంతో ఆదర్శంగా నిలిచారు. ఇంటి నుండి వచ్చేసిన ఒక బాలిక గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. స్థానిక కొట్లబజారులో సూట్‌కేసులతో ఒంటరిగా తిరుగుతున్న 17 ఏళ్ల బాలికను గమనించారు. వ్యక్తిగత కారణాలతో తల్లిదండ్రులపై కోపంతో ఇంటి నుండి వచ్చేసినట్లు తెలిపింది. వెంటనే శక్తి టీం సిబ్బంది ఆమెను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం బాలిక తల్లిదండ్రులను పిలిపించి, ఇద్దరికీ సలహాలు ఇచ్చి బాలికను సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ సూరేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఎస్పీ బి ఉమా మహేశ్వర్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా శక్తి టీం మహిళల భద్రత, బాలికల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. శక్తి టీం సిబ్బంది శివకుమారి, కానిస్టేబుల్ సుబ్బారావు, ఉమెన్ కానిస్టేబుల్ సునీత, సీఐ సుబ్బారావు, ఎస్ఐ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

సిజెఐ గవాయిపై దాడికి నిరసనగా ర్యాలీ

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు దళితుడైన సిజెఐ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన అమానుష దాడికి నిరసనగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కె రవిబాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ బిఆర్ గవాయిపైన అనాగరికంగా దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పల్లెపోగు మహేంద్ర, జిర్రా విజయ్ బాబు, లక్కెపోగు వెంకటరావు, చిరుగురి పెద్దబ్బాయి, అమృతపూడి కరుణాకర్, మీరావలి, భూదాల సతీష్ పాల్గొన్నారు.

కారంచేడు : జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన అమానుష దాడికి నిరసనగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వరకు నల్లజెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. గవాయిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని తహశీల్దారు నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు గానుగపాటి సురేంద్ర, రవితేజ, తెళ్ల పుల్లారాజు, తెళ్ల ఏరువాక, నాగరాజు, జాషువా, రవీంద్ర పాల్గొన్నారు.

మేదరమెట్ల : సిజెఐ బిఆర్ గవాయిపై జరిగిన దాడి అనాగరికం, అమానుషమని మహాజన్ సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ తేళ్ల శ్రీనివాసరావు అన్నారు. గవాయి దళితుడు కనుకనే దాడి జరిగిందని అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ కొరిసపాడులోని బాబు జగజీవన్ రామ్ విగ్రహం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దారు ఎస్‌కె మెహతాజ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు తేల్ల మారుతి ప్రసాద్, కో ఇన్చార్జ్ పాలపర్తి సురేష్ బాబు పాల్గొన్నారు.

వేమూరు : సిజెఐ బిఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ ఇంచార్జ్ ఎం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కటికల కళాకరరావు, బేతపూడి భాస్కరరావు, కిషోర్ బాబు, యాజలి గోపి, బిసి నాయకులు మహేష్, అనపర్తి నాగరాజు, మోషే, ఎం పూర్ణ పాల్గొన్నారు.

వేమూరులో అర్జీ ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలానికి చెందిన 10 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల బిల్లులు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సిఫార్సుతో రూ.6,65,758 మంజూరు చేశారు. ఆ నగదు చెక్కుల రూపంలో బాధితుల కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో వేమూరు ఎంపిసి ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణ కుమారి పాల్గొన్నారు.

అరుణ్ కిరణ్‌ను అభినందిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి కార్యదర్శిగా అరుణ్ కిరణ్

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా పులిపాటి అరుణ్ కిరణ్ నియామకం పట్ల వైసిపి నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు మేరుగా నాగార్జున ఉత్తర్వులతో పర్చూరు ఇన్చార్జి గాదె మధుసూదనరెడ్డి ఆశీస్సులతో ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమితులైనట్లు పేర్కొన్నారు. వైసిపి నాయకులు మైలా చిన్న నాగేశ్వరరావు, కురాకుల ఇసాక్, కట్టా రత్నరాజు, గోపతోటి బాబురావు, తలకాయల కోటి సంతోషం వ్యక్తం చేశారు.

ఆటల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బాలికలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని కోలలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కప్పెర పద్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. బాలికలు ఉన్నత విద్య అభ్యసించి అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రవి, అంగనవాడీ కార్యకర్తలు పద్మా, సువర్ణ, సుధా, కవిత, రోసిజ్ఞ పాల్గొన్నారు.

జడ్పీ స్కూల్లో మాట్లాడుతున్న సిడిపిఒ సుభద్ర

పర్చూరు : బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సిడిపిఒ జి సుభద్ర తెలిపారు. మండలంలోని అన్నంబొట్లవారిపాలెం జడ్పీ స్కూల్లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు బాలికల పట్ల చిన్నచూపు చూడొద్దని చెప్పారు. ఈ సందర్భంగా మ్యూజికల్ చైర్స్, వ్యాసర రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్ దీపాదేవి, కార్యకర్తలు జి పుష్పలత, కె రమాదేవి, హెచ్ఎం భారతి పాల్గొన్నారు.

తీర ప్రాంతంలో పటిష్టమైన భద్రత

- మద్యం సేవించి ఎవరూ కూడా సముద్రంలోకి దిగడానికి వీలులేదు
- సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించాలి..
- ఎస్పీ ఉమామహేశ్వర్

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మద్యం సేవించి ఎవరూ కూడా సముద్రంలోకి దిగడానికి వీలులేదని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా ప్రధానమైన పర్యాటక కేంద్రంగా అభివద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పిడుగురాళ్ల నుండి వాడరేవు వరకు నిర్మిస్తున్న 167 ఎ జాతీయ రహదారి పనులు త్వరలోనే పూర్తికానున్నాయని తెలిపారు. ఆ రహదారి అందుబాటులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వాడరేవు, రామాపురం బీచ్ తదితర సముద్ర తీరాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. చీరాలలోని వాడరేవు నుండి చిన్నగంజాం మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం వరకు సుమారు 9 కిలోమీటర్ల సముద్రతీరం ఉందన్నారు. ఈ సముద్రతీరం వెంబడి రోడ్డు మార్గం ఉండడంతో యాత్రికులు వారికి నచ్చిన ప్రదేశంలో వాహనాలను ఆపి సముద్రంలో స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. తద్వారా అనేకమంది ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయన్నారు. వీటిని కట్టడి చేయడానికి పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించిన ప్రదేశాలు మినహా ఇతర ప్రదేశాల్లో యాత్రికులు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ నెల 22వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కానుందని శని, ఆది, సోమ వారాల్లో వేకువజాము నుండే భక్తులు సముద్ర తీరాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కనుక దానిని దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సముద్రతీరంలో తీసుకుంటున్న భద్రతా చర్యలకు సంబంధించిన వివరాలను శుక్రవారం రోజునే తెలపాలని సూచించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు, యాత్రికులకు ఏటువంటి అసౌకర్యం తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డిఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, డిసిఆర్బి డిఎస్పీ బాల మురళీకష్ణ, జిల్లా ఎస్బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, రేపల్లె రూరల్ సీఐ పి. సురేష్ బాబు, బాపట్ల రూరల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, నిజాంపట్నం, అడవులదీవి, చీరాల రూరల్, చిన్నగంజాం ఎస్సైలు పాల్గొన్నారు.

మాతృ, శిశు మరణాలు అరికట్టాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాతృ, శిశు మరణాలు అరికట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ సూచించారు. మాతృ, శిశు మరణాల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. కాన్పుల సమయంలో తల్లులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అద్దంకి, వేటపాలెం మండలాలలో గడిచిన 10 నెలల్లో మూడు మాతృ మరణాలు సంభవించడంపై ఆయన సమీక్షించారు. ఓ సంఘటనపై వైద్యాధికారి, ఏఎన్ఎంలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాల బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మాతృ మరణాలు ఎలా తగ్గించగలమో, అలా ప్రయత్నం చేస్తూ.. శ్రద్ధగా పనిచేయాలన్నారు. గర్భిణులకు గుండె సమస్య ఉన్నట్లు గుర్తిస్తే తక్షణమే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించాలన్నారు. గర్భిణి మహిళలకు ఏడో నెల రాగానే గుండె పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. గర్భిణీలకు ఇచ్చే ఎన్ సి బి కార్డులను వైద్యాధికారులు నిరంతరం పరిశీలించాలన్నారు. వైద్య రంగంలో ప్రజల ప్రాణాలు రక్షించడం కీలక బాధ్యత అని వివరించారు. సమర్థంగా పనిచేయాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీ వివిపి పద్మావతి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, వైద్య అధికారులు పాల్గొన్నారు.

'సురక్షిత మాతత్వ అభియాన్'ని పకడ్బందీగా అమలు చేయాలి..

ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. పిఎంఎస్ఎంఎ అమలు తీరుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. గర్భిణులకు ప్రతినెల తొమ్మిదో తేదీన వైద్యపరీక్షలు విధిగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి నెలకు ఒకసారి పిహెచ్‌సి, సిహెచ్‌సిలో స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే వారిని ఆహ్వానించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు గర్భిణీలకు అందాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ వివిపి డా.పద్మావతి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, ఎన్.హెచ్.ఎం. ప్రేమపావని పాల్గొన్నారు.

యువతే దేశ అభివృద్ధికి వెన్నెముక

- మెరుగైన భవిష్యత్తు కల్పించటంపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ పి.రాజాబాబు
- జిల్లాస్థాయి యువజనోత్సవాలు ప్రారంభం

విద్యార్థుల ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారతదేశ అభివృద్ధికి యువతే వెన్నెముక అని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. యువతలోని శక్తి, మేధోసంపత్తి సమాజానికి ఎంతో ఉపయోగపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా యువజన వ్యవహారాలు, స్టెప్ ఆధ్వర్యంలో శుక్రవారం క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత నుంచి కొత్త ఆవిష్కరణలు, ఆలోచనల కోసం సమాజం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ కొత్త ఆలోచనలు, సానుకూల దక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించేందుకు యువతకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువతకు మెరుగైన భవిష్యత్తును కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించిందన్నారు. తాను కూడా జిల్లాలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా జిల్లాకు సంబంధించిన ఒక యాప్ ను అభివృద్ధి చేయిస్తున్నానన్నారు. క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు మాట్లాడుతూ విద్యా బోధనతో పాటు విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసే ఇలాంటి కార్యక్రమాలకు తాము ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. డిఎం,హెచ్ఒ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదకరమైన డిజిటల్ ఎడిక్షన్, మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా యువతలోని ప్రతిభ వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మెప్మా పిడి శ్రీహరి మాట్లాడుతూ యువజనోత్సవాల వలన కమ్యూనికేషన్ స్కిల్స్ పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన వినూత్న ప్రాజెక్టులను కలెక్టరు సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు

జేసీ గోపాలకృష్ణ

మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జెసి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు ధాన్యం కొనుగోళ్ల సంసిద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఇందుకు గానూ 25 మండలాల్లో 185 రైతు సేవా కేంద్రాల పరిధిలో మొత్తం 45 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన రవాణా, హమాలీలు, గోనె సంచులను, తేమ శాతం కొలిచే యంత్రాలను ముందుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గత సీజన్‌లో తలెత్తే సమస్యలు మరలా పునరావృతం కాకుండా ఇప్పటినుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో డిసెంబర్ మాసం నుండి వరి ధాన్యం కోతల ప్రారంభమవుతాయని, నవంబర్ నెలాఖరుకు అవసరమైన ఏర్పాటు పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఏ ఒక్క రైతుకీ ఎటువంటి సమస్య లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండరాదని, రైతులను ఇబ్బంది పెట్టిన మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని జేసీ స్పష్టం చేశారు. సమావేశంలో కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.పద్మశ్రీ, పౌరసరఫరాల శాఖ డిఎం వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడీ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు

కలెక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జల వనరుల ఆధారంగా ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలన్నారు. జిల్లాలో 265 రెవెన్యూ గ్రామాలు ఉండగా 3.64 లక్షల కుటుంబాలు గ్రామీణ ప్రాంతంలో నివాసం ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం 1.48 లక్షల గహాలకు మాత్రమే కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, మిగిలిన 2,15,808 గహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి 4,493 కనెక్షన్లు ఇవ్వాలన్నారు. 369 చిన్న చెరువులు ఉండగా, మధ్యస్థమైన చెరువులు 25 ఉన్నాయని, 5,083 చేతిపంపులు పనిచేస్తున్నాయన్నారు. తాగునీటి ప్రాజెక్టులు సమర్థంగా నిర్వహణ, పర్యవేక్షణకు జిల్లా, గ్రామీణ స్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. 2028 సంవత్సరం నాటికి తలసరి 55 లీటర్ల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కింద పనులు జరుగుతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ కింద 64 పనులు ఇప్పటివరకు ప్రారంభించకపోతే సదరు ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. రెండు వారాల్లో పనులు ప్రారంభించాలన్నారు. రూ.167.48 కోట్లతో మంజూరు చేసిన 403 పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న 277 పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జల వనరులను సంరక్షించుకోవడంలో భాగంగా పంట కుంటలు, నీటి కుంటలు, ఇంకుడు గుంటలు విరివిగా తవ్వాలని సూచించారు.

చెరువులు, పైపులైన్ల మరమ్మతుల కోసం జిల్లా పరిషత్ నుంచి రూ.9.94 కోట్ల నిధులు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓలను కలెక్టర్ కోరారు. మరమ్మతులకు నిధులు కేటాయిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటి సరఫరా సజావుగా సాగుతుందని వివరించారు. ఇందు కొరకు తప్పనిసరిగా నిధుల కేటాయించాలన్నారు. ప్రస్తుతం 40 శాతమే కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాల మరమ్మతులకు గ్రామపంచాయతీ నిధులు లేకుంటే మండల పరిషత్ నిధులను తప్పనిసరిగా కేటాయించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు జిల్లాలో 406 మంజూరు కాగా, 223 పూర్తి అయ్యాయని, వివిధ దశల్లో మిగిలిన వాటిని పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 18,288 గహాలకు మరుగుదొడ్లు లేకపోవడం ఏమిటని ఆరా తీశారు. యుద్ధప్రాతిపదికన సంబంధిత గహాలకు మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. 342 సామాజిక మరుగుదొడ్లను నిర్మించడానికి రూ.10.26 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 79 అంగన్వాడి కేంద్రాలలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.28.4 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. వాడిన నీటిని శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు కొరకు అద్దంకి నియోజకవర్గంలోని మార్టూరు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ అనంతరాజు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.